క్లుప్తంగా

ఉత్సాహంగా తైక్వాండో ఎంపికలు



మహబూబ్‌నగర్ క్రీడలు: జిల్లా కేంద్రంలోని మెయిన్ స్టేడియంలో ఆదివారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్–14, అండర్–17 విభాగాల బాల, బాలికల తైక్వాండో ఎంపికలు నిర్వహించారు. జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి దాదాపు 40 మంది క్రీడాకారులు హాజరయ్యారు. కార్యక్రమంలో పీడీలు వేణుగోపాల్, జగన్‌మోహన్‌గౌడ్, వడెన్నతోపాటు సురేందర్ బాబు, జి.సాయిలు తదితరులు పాల్గొన్నారు.

నేడు మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం

అడ్డాకుల: మూసాపేట మండల కేంద్రంలోని ఆదర్శలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి క్యాంటీన్‌ను సోమవారం ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ప్రారంభించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు శెట్టిశేఖర్ తెలిపారు. అదేవిధంగా రైతు వేదికలో మహాలక్ష్మీ పథకం గ్యాస్ సిలిండర్ లబ్ధిదారులకు మంజూరు ప్రతాల అందజేత, కల్యాణలక్ష్మి, షాదిముబార్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

కార్యనిర్వాహక అధ్యక్షుడిగా చంద్రశేఖర్‌గౌడ్

దేవరకద్ర: సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల ఐకాసా రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా దేవరకద్ర ఎమ్మార్సీలో పనిచేసే కంప్యూటర్ ఆపరేటర్ చంద్రశేఖర్‌గౌడ్ ఎన్నికయ్యారు. ఆదివారం నాంపల్లి పబ్లిక్ గార్డెన్‌లో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఆయనను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం నాయకులు, మండలాల నాయకులు చంద్రశేఖర్‌గౌడ్‌ను అభినందించారు.

చర్మకారులను ఆదుకోవాలి

జడ్చర్ల: చర్మకారులకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కృష్ణయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందనలు

జడ్చర్ల టౌన్: ఓయూలో నిర్వహించిన తెలంగాణ 10వ రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో మెడల్ సాధించిన క్రీడాకారులను ఆదివారం స్థానిక డిగ్రీ కళాశాల మైదానంలో అభినందించారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కైలాస్ జవహర్, ఫైవాక్ అసోసియేషన్ అధ్యక్షుడు కాల్వ రాంరెడ్డి, క్రీడాకారులు రమ్యశ్రీ, జ్ఞానేశ్వర్, భవితేజలతోపాటు జాతీయస్థాయికి ఎంపికైన నందినమ్మను అభినందించి సత్కరించారు. కోచ్ శ్రీనివాస్, దత్తుకుమార్, దాని, కరాటే శ్రీను పాల్గొన్నారు.

యోగా గురువుకు సన్మానం



నవాబుపేట: మండల కేంద్రంలో ఉచిత తరగతులు నిర్వహిస్తున్న జాతీయ అవార్డు గ్రహీత యోగా గురువు పురుషోత్తంను ఆదివారం ఘనంగా సన్మానించారు. యోగ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో జాతీయ అవార్డు గ్రహీత మాట్లాడారు. మాజీ జెడ్పీటీసీ ఇందిరాదేవి, మాజీ సర్పంచ్‌లు చంద్రశేఖర్, గోపాల్‌గౌడ్, డాక్టర్ అమర్‌సింగ్, సీనియర్ సిటిజన్‌లు చిగుళ్ళపల్లి నర్సింహులు, వెంకటేశ్వరప్ప, కోట్లరాజు, శ్రీనివాస్, రాఘవేందర్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

మన్‌కీ బాత్ వీక్షించిన నాయకులు

హన్వాడ: ప్రధానమంత్రి నరేంద్రమోదీ మన్ బాత్‌ను బీజేపీ నాయకులు ఆదివారం మండల కేంద్రంలో వీక్షించారు. మండల అధ్యక్షుడు వెంకటయ్య, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, రఘురాములుగౌడ్, లింగన్న, శ్రీనివాసులు, చెన్నప్ప, రమణారెడ్డి, కృష్ణయ్య గౌడ్, కొండబాలయ్య, రమేష్, పాల్గొన్నారు.

సన్నిధి ఆశ్రమానికి చేయూత

పాలమూరు: రెడ్‌క్రాస్ సన్నిధి ఆశ్రమానికి రిలయన్స్ స్మార్ట్ రూ. 24వేల విలువ చేసే నిత్యావసర సరకులను ఆదివారం అందించింది. ఇందులో వంట సామగ్రితో పాటు బియ్యం, పప్పు ఇతర వస్తువుల ఉన్నట్లు రెడ్‌క్రాస్ చైర్మన్ నటరాజ్ తెలిపారు. ఏటా ఆశ్రమానికి సాయం చేస్తుండడం సంతోషంగా ఉందన్నారు. రమణయ్య, చంద్రశేఖర్, స్టోర్ మేనేజర్ రమేష్, వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

రహదారులే కల్లాలు



జడ్చర్ల వైపు జాతీయ రహదారిపై పంట నూర్పిడి

- జాతీయ రహదారిపైనా ధాన్యం ఆరబోత
- తరచూ చోటుచేసుకుంటున్న ప్రమాదాలు

రాజాపూర్: మండల పరిధిలో పలువురు రహదారులనే కల్లాలుగా మార్చుకుని ధాన్యం నూర్పిళ్లు చేపడుతున్నారు. దీంతో తరచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. మరీ ముఖ్యంగా వానాకాలం పంటలు చేతికొచ్చిన సమయంలో రోడ్డుపై నూర్పిళ్లు చేస్తున్నవారి సంఖ్య ఎక్కువగా ఉంటోంది. జొన్న, మొక్కజొన్న, వరి తదితర పంటలను రోడ్డుపైనే ఆరబోయడం, అక్కడే నూర్పిడి చేయడం చేస్తున్నారు. మండల కేంద్రంలోని సర్వీస్‌రోడ్లపై, రంగారెడ్డిగూడ, కేతిరెడ్డిపల్లి, బాలానగర్, జాతీయ రహదారిపై సర్వీస్‌రోడ్డుపై ఈ తరహా ధాన్యం నూర్పిడి పనులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో జాతీయ రహదారిపై వెళ్లే వాహనదారులకు సమస్యలు తప్పడం లేదు. ధాన్యం తూర్పార పడుతుండగా అట్టిదుమ్ము కళ్లలో పడుతోందని వాపోతున్నారు. సమీప ఇళ్లలోకి దుమ్ము వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం ఈజీఎస్ ద్వారా రైతులు పొలాల్లో కల్లాలు ఏర్పాటు చేసుకునేందుకు ప్రోత్సాహం అందించేది. అయితే అప్పట్లో గ్రామాల్లోని రైతులకు



రంగారెడ్డి గూడ వద్ద హైదరాబాద్ వైపు వెళ్లే జాతీయ రహదారిపై పంట నూర్పిడి



రాజాపూర్ మండల కేంద్రంలో సర్వీస్‌రోడ్డుపై..

సంబంధిత అధికారులు పెద్దగా అవగాహన కల్పించలేదు. దీంతో చాలామంది రైతులు కల్లాలు ఏర్పాటు చేసుకోలేకపోయారు. ప్రస్తుతం ఏర్పాటు చేసుకుందామంటే ఆ పథకం లేదని అధికారులు అంటున్నారు. కాగా రోడ్డుపై రైతులు ధాన్యం నూర్పిళ్లు చేపట్టకుండా అధికారులు వారికి అవగాహన కల్పించాలని.. రోడ్డు ప్రమాదాలు అరికట్టాలని వాహదారులు కోరుతున్నారు. వీలైతే ధాన్యం నూర్పిళ్లకు ప్రత్యామ్నాయ మార్గాలను వారికి చూయించాలని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

అవగాహన కల్పించాలి



జాతీయ రహదారిపై పంటల నూర్పిళ్లు చేస్తుండటంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. సమీప ఇళ్లలోకి దుమ్ము వస్తోంది. గత ఏడాది రాజాపూర్‌కి చెందిన ఓ మహిళ వరిధాన్యం ఆరబోస్తున్న క్రమంలో కారు ప్రమాదానికి గురై అక్కడికక్కడే మేం చూస్తుండగానే ప్రాణాలు కోల్పోయింది. ధాన్యం రాశులను రాత్రివేళలో గుర్తించలేక వాహనదారులు ప్రమాదాలకు గురయ్యారు. ఈ నేపథ్యంలో రోడ్డుపై నూర్పిళ్లు చేయకుండా అధికారులు అవగాహన కల్పించాలి.

– వెంకట్‌రాజు, రైతు, మల్లేపల్లి

రోడ్డుపై నూర్పిళ్లు చేస్తే చర్యలు



జాతీయ రహదారిపై వాహనాలు వేగంగా వస్తుంటాయి. రహదారిపై పంటల నూర్పిళ్లు, ధాన్యం ఆరబోత వంటివి చేసి ఎదుటివారిని ఇబ్బందులకు గురి చేయవద్దు. రైతులకు గతంలోనే విషయంపై అవగాహన కల్పించాం. ఎవరైనా రహదారిపై నూర్పిళ్లు చేపడితే చర్యలు తీసుకోవాల్సి వస్తుంది. రైతులు సహకరించాలి.

– రవి, ఎస్ఐ, రాజాపూర్

పేద ప్రైవేట్ టీచర్లకు 'డబుల్' ఇళ్లు

జడ్చర్ల: ప్రైవేట్ విద్యాలయాల్లో పనిచేసే పేద టీచర్లకు డబుల్‌బెడ్ రూం ఇళ్లు మంజూరు చేసే విధంగా కృషిచేస్తామని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానికంగా తెలంగాణ ప్రైవేట్ పాఠశాల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తన దృష్టిలో విద్య లాభాపేక్ష లేని రంగమని అన్నారు.ప్రతి విషయానికి పాఠశాలలను బంద్ చేయించడం పరిపాటిగా మారిందని, ఇక నుంచి ఎంత మాత్రం సహకరించవద్దని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులకు అవార్డులు అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఆయూబ్, కార్యదర్శి నరేష్, కోశాధికారి గోవర్ధన్, నాయకులు శివకుమార్, అశోక్‌యాదవ్, నిత్యానందం తదితరులు పాల్గొన్నారు.



అవార్డులు అందజేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

కనీస వేతనం ఇవ్వాలి

జడ్చర్ల టౌన్: కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, నాన్ పర్మనెంట్ కార్మికులు, ఉద్యోగులకు భద్రత కల్పించి కనీస వేతనం అమలు చేయాలని కోరుతూ సోమవారం తలపెట్టిన చలో అంజయ్య భవన్ ముట్టడి కార్యక్రమం జయప్రదం చేద్దామని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లెగోపాల్ పిలుపునిచ్చారు. ఆదివారం జడ్చర్లలో ఏర్పాటు చేసిన జిల్లాకమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్, రాష్ట్ర కార్యదర్శి సుధాకర్, నాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాం

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: లంబాడీ భాషకు ఉన్న లిపిని రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో పెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం లంబాడీ హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ కళాభవన్‌లో మహా గర్జన.. నంగారా భేరి నిర్వహించారు. ట్రికార్ చైర్మన్ డా.తేజావత్ బెల్లయ్య దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మాతృభాషలో చదువుకుంటే ఎన్నో లాభాలు ఉన్నాయన్నారు. లంబాడీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్, నాయకులు డా.సుజాత, రఘునాయక్, కైలాష్‌నాయక్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడారు. 60 సంవత్సరాల చరిత్ర ఉన్న కళాశాలలో ఎంతోమంది ప్రపంచస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. కళాశాల అభివృద్ధికి సహకారం ఉంటుందన్నారు. బుర్రి వెంకట్‌రామిరెడ్డి, రవికుమార్, ప్రిన్సిపాల్ పద్మావతి, మనోహర్‌రెడ్డి, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం



రాజాపూర్: మండల కేంద్రంలో ఆదివారం రూ. 20 లక్షల ఎమ్మెల్యే నిధులతో సీసీరోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. పార్టీ మండల అధ్యక్షుడు కత్తెర కృష్ణయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిత్యం పాటుపడుతున్నారని అన్నారు. కొప్పెరిబచ్చిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, గోనెల రమేష్, రమణ, అల్లెతిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

కొత్తూర్‌లో దారులన్నీ మురుగుమయం..!



కొత్తూర్ ప్రధాన కూడలిలో మురుగు

మిడ్జిల్: కొత్తూర్‌లో ఏ రోడ్డు చూసినా మురుగే దర్శనమిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పారిశుద్ధ్య చర్యలు చేపట్టడం లేదని ఆరోపిస్తున్నారు. రోడ్లపై నీరు నిల్వ ఉంటోందని.. దంతో దోమలు ఎక్కువై అనారోగ్యం పాలవుతున్నామని ప్రజలు వాపోతున్నారు. రోడ్లపైన నడవడం కూడా కష్టంగా మారుతోందని చెబుతున్నారు. అధికారులు స్పందించి మురుగు నిల్వ ఉండకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.



కొత్త కాలనీకి వెళ్లే దారిలో..



రోడ్డుపై నిలిచిన నీరు

ఎస్సీ వర్గీకరణ అమలుచేయాలి

మహబూబ్‌నగర్ రూరల్: సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం ముందడుగు వేయడాన్ని స్వాగతిస్తున్నామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కావలి కృష్ణయ్య అన్నారు. ఆదివారం స్థానికంగా సమావేశంలో మాట్లాడారు. జిల్లాను యూనిట్‌గా తీసుకొని వర్గీకరిస్తే న్యాయం జరుగుతుందని అభిప్రాయ పడ్డారు. బోయపల్లి ఆంజనేయులు, కృష్ణయ్య, శ్రీనివాసులు, వెంకన్న, కృష్ణయ్య, తిరుపతయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా సభ్యత్వ నమోదు

స్టాఫ్‌నెట్‌వర్క్: చౌదర్‌పల్లిలో ఆదివారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ నాయకుడు పాండురంగారెడ్డి హాజరై గ్రామస్తులతో సభ్యత్వ నమోదు చేయించారు.

➡ హన్వాడ పరిధిలో సభ్యత్వ నమోదుకు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

➡ బలుసుపల్లిలో ఆదివారం బీజేపీ సభ్యత్వ నమోదు చేపట్టారు. మండల అధ్యక్షుడు కృష్ణంరాజు, జిల్లా కార్యదర్శి నారాయణరెడ్డి పాల్గొన్నారు.

పరామర్శ

అడ్డాకుల: కందూర్‌కి చెందిన చాకలి రాములమ్మ అనారోగ్యానికి గురై మృతి చెందగా బాధిత కుటుంబాన్ని బీజేపీ జిల్లా నాయకుడు మున్నూర్ రమేష్ ఆదివారం పరామర్శించారు. రూ.5వేల ఆర్థిక సాయం అందజేసి అండగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో కొమ్ము మల్లేష్, శ్రీనివాసులు, ఆనంద్, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

మట్టిరోడ్డుపై గుంతల పూడ్చివేత

అడ్డాకుల: రాచాల నుంచి నాగాయపల్లి మీదుగా మూసాపేట మండలంలోని నందిపేట ఎక్స్ రోడ్డు వరకు ఉన్న మట్టిరోడ్డు పూర్తి గుంతలమయంగా మారింది. ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి సూచనతో నందిపేటకు చెందిన కాంగ్రెస్ నాయకుడు లక్ష్మీకాంత్‌రెడ్డి తన సొంత ఖర్చులతో రోడ్డును బాగు చేయించాడు. జేసీబీ సాయంతో రోడ్డుపై గుంతలను పూడ్చి వేయించి కంపచెట్లను తొలగించారు. టిప్పర్లతో రోడ్డుపై మట్టిని వేయించి చదును చేయించారు. పొన్నకల్ చెరువు కట్ట నుంచి రాచాలకు వెళ్లే బస్సును నాగాయపల్లి మీదుగా రాచాలకు వెళ్లే విధంగా రోడ్డును బాగు చేయించినట్లు లక్ష్మీకాంత్‌రెడ్డి తెలిపారు. నాగాయపల్లి గ్రామస్తులకు బస్సు సౌకర్యం కల్పించినట్లవుతుందని పేర్కొన్నాడు. శ్రీనివాస్ యాదవ్, రాంరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీకాంత్, ప్రవీన్, భాస్కర్, రాచాల రాము తదితరులు ఉన్నారు.



రోడ్డును బాగు చేస్తున్న జేసీబీ

స్థలాన్ని ఆక్రమించడం సరికాదు

అడ్డాకుల: నిజాలాపూర్‌కి చెందిన దళితుల ఖాళీ స్థలాన్ని ఆక్రమించొద్దని ఎంఆర్‌పీఎస్, కేవీపీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకుడు పరమేశ్వర్ మాదిగ, మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు సురేష్, తెలంగాణ దళితసేన జిల్లా ఇంచార్జీ గద్వాల రామలింగం, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బాలరాజు తదితరులు కలిసి ఆదివారం గ్రామంలోని దళితుల స్థలాన్ని పరిశీలించి స్థానికులతో వివరాలను తెలుసుకున్నారు. తిరుపతయ్య కుటుంబ సభ్యుల భూమిని ఆక్రమించి ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టడం తగదన్నారు. గత ప్రభుత్వంలో నిర్మాణ పనులను అధికారులు నిలిపి వేసినట్లు తెలిపారు. ఇప్పుడు కొందరు బాధిత కుటుంబానికి నోటీసులు ఇప్పించి మానసికంగా ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి చొరవ తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తిరుమలయ్య, ఆనంద్, ప్రవీణ్, తుపడస్వామి తదితరులు ఉన్నారు.



బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఎంఆర్‌పీఎస్, కేవీపీఎస్ నాయకులు

క్రీడారంగానికి పూర్వవైభవం తెస్తాం

మహబూబ్‌నగర్ క్రీడలు: అందరి సహకారంతో జిల్లాలో క్రీడారంగానికి పూర్వవైభవం తీసుకొస్తామని ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు ఎస్‌పీ వెంకటేశ్ అన్నారు. జిల్లాకేంద్రంలో హనుమాన్ యూత్ క్లబ్ కార్యదర్శి పుట్టి సురేష్ చందర్, ఫ్రెండ్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన ఎస్‌పీ వెంకటేశ్ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్లలో ప్రభుత్వం క్రీడల పట్ల నిర్లక్ష్యం వహించిందన్నారు. స్వతహాగా ఫుట్‌బాల్ క్రీడాకారుడైన సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో క్రీడలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, క్రీడల సలహాదారులు ఏపీ జితేందర్‌రెడ్డి, శాట్ చైర్మన్ శివసేనారెడ్డి జిల్లాకు చెందిన వారేనని, వారి సహకారంతో క్రీడారంగం అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. హనుమాన్ యూత్ క్లబ్ అధ్యక్షులు మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ పట్టణానికి చెందిన రిటైర్డ్ పీడీ బాలయ్య, షుకూర్‌బేగ్ ఇతర పీడీలు క్రీడారంగానికి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం ఎస్‌పీ.వెంకటేశ్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో హనుమాన్ యూత్ క్లబ్ కార్యదర్శి సురేష్ చందర్, ఉపాధ్యక్షులు ప్రసాద్, రమేష్‌చందర్, దామోదర్‌రెడ్డి, నర్సింహులు, సంయుక్త కార్యదర్శి తిరుపతయ్య, కోశాధికారి రామాంజనేయులు, ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ముత్యం గురుస్వామి, రామచందర్, జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం అధ్యక్షులు జాకీర్ అడ్వకేట్, సీనియర్ క్రీడాకారులు అమీనుద్దీన్, దస్తగిర్‌ఖాన్, చెన్న వీరయ్య, జగదీష్ చందర్, సమద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్‌పీ వెంకటేష్‌ను సన్మానిస్తున్న క్రీడాసంఘాల ప్రతినిధులు

40 సెం.మీ గుడ్డిపాము లభ్యం

జడ్చర్ల టౌన్: మహబూబ్‌నగర్‌లోని విలేకరి ఇంట్లో 40సెం.మీటర్ల గుడ్డిపాము లభించింది. ఆదివారం సాయంత్రం ఇంటి సంపులో పామును గమనించిన విలేకరి జడ్చర్ల సర్ప సంరక్షకుడు డా.సదాశివయ్యకు సమాచారం అందించగా.. ఆయన శిష్యుడు రాహుల్‌ను పంపించారు. అతడు పామును జడ్చర్ల డిగ్రీ కళాశాలకు తీసుకువచ్చారు. గ్రైపోటిప్లోప్స్ అక్యూటస్ అనే శాస్త్రీయ నామం గల ఈ పామును తెలుగులో గుడ్డిపాముగా పిలుస్తారని సదాశివయ్య తెలిపారు. ఇది విషరహిత సర్పమన్నారు. కళ్లపైన పొలుసులు ఉంటాయన్నారు. అందువల్ల దానికి కళ్లు కనిపించవని వివరించారు. వానపాములు, చీమలు, చెదలు, కీటకాలు, వాటి గుడ్లను తిని బతుకుతుందని, బొరియల్లో నివసిస్తుందని వివరించారు. వర్షాలు ఎక్కువగా కురిసినపుడు ఈ పాములు ఇళ్లల్లోకి వస్తుంటాయన్నారు. రాత్రిపూట ఎక్కువగా సంచరిస్తాయన్నారు. ఏదైనా ఆపద వచ్చినపుడు కుళ్లిన కోడిగుడ్ల వాసనతో కూడిన ద్రవాన్ని విసర్జించి శత్రువుబారి నుంచి తప్పించుకుంటాయన్నారు. శరీరం మొత్తం సన్నని మెరిసే పొలుసులు, తల మొండిగా ఉండి పొలుసులచే కప్పబడటం, తోక మొనదేలి ఉండటం పాము ప్రధాన లక్షణంగా పేర్కొన్నారు. అడవిలో మాత్రమే ఉండి స్వయం ఫలదీకరణం చెందిన 2 నుంచి 8 గుడ్లను పెడతాయన్నారు. అదేవిధంగా సాధారణంగా 20 సెం.మీ వరకు మాత్రమే పొడవు పెరుగుతాయని, ఇక్కడ లభించిన పాము 40 సెం.మీ పొడవు ఉండడం అరుదైన విషయమన్నారు.



గుడ్డిపాము

'బాధితుల పక్షాన పోరాటాలు'

మహబూబ్‌నగర్ రూరల్: కేవీపీఎస్ ఏర్పడి 26 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అక్టోబర్ 2 నుంచి 5వ తేదీ వరకు ఆవిర్భావ దినోత్సవం నిర్వహించాలని తీర్మానం చేసినట్లు జిల్లా కార్యదర్శి ఎం.కుర్మయ్య తెలిపారు. ఆదివారం జిల్లాకేంద్రంలో జిల్లా కమిటీ సమావేశాన్ని మల్లెల మాణిక్యంరాజు అధ్యక్షతన నిర్వహించారు. బాధితుల పక్షాన తాము పోరాటాలు చేస్తూనే ఉంటామని వివరించారు. పట్టణ కార్యదర్శి ఆది విష్ణువర్ధన్, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్రాములు, నాయకులు పాల్గొన్నారు.

మైసమ్మ చెంత జనజాతర

నవాబుపేట: మైసమ్మ చెంత జనజాతర కొనసాగింది. ఆదివారం అమ్మవారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. బోనాలు సమర్పించారు. విందు భోజనాలు ఏర్పాటు చేసుకున్నారు.



అక్షర కాలనీలో సీసీరోడ్డుకు శంకుస్థాపన



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక ఐదో వార్డు పరిధిలోని అక్షర కాలనీలో ఆదివారం సీసీరోడ్డు పనులకు మున్సిపల్ చైర్మన్ ఎ.ఆనంద్ కుమార్‌గౌడ్ శంకుస్థాపన చేశారు. అలాగే అక్కడి భక్త ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాలనీలో పర్యటించి స్థానికులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాగా రోడ్లు, డ్రైయినేజీలు సరిగా లేవని వారు వినతి పత్రం సమర్పించారు. డీసీసీబీ వైస్ చైర్మన్ కె.వెంకటయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ది విజయ్‌కుమార్, న్యాయవాది పవన్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్, ఎదిర శివశంకర్, పాషా, మొహిసిన్, అంజద్ పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక

కోయిల్‌కొండ: తెలంగాణ ఉద్యమకారుల మండల కమిటీ అధ్యక్షుడిగా జాహీద్‌ను ఆదివారం జిల్లా అధ్యక్షుడు కృష్ణముదిరాజ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మంగ్యానాయక్, మడుగువెంకటయ్య, ప్రధానకార్యదర్శిగా కావాలిగోపాల్, కార్యదర్శులుగా లక్ష్మారెడ్డి, తుకారం, మోహన్, ప్రచారకార్యదర్శి భరత్‌గౌడ్, కోశాధికారిగా దుబ్బరాజేశ్వర్ తదితరులను ఎన్నుకున్నారు. జిల్లా ప్రధానకార్యదర్శి శివన్న, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.